వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 121 బుధవారం | 08 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

# కారంపాడి గ్యాంగ్ అరెస్ట్




2లో..

పోలీసుల అదుపులో ఐదుగురు

రూ.19లక్షల విలువైన సొత్తు స్వాధీనం

# అందరి చూపు గజ్వేల్ వైపు



## బీఆర్ఎస్‌కు కీలకంగా మారిన సీఎం నియోజకవర్గం

### ఈటల పోటీతో సర్వత్రా ఉత్కంఠ
### ప్రచారంలో దూసుకుపోతున్న రాజేందర్
### పలు సమస్యలపై నిలదీస్తున్న వైనం
### కేసీఆర్ ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న హరీష్ రావు

గజ్వేల్ నియోజకవర్గం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడి నుంచి కేసీఆర్‌పై పోటీకి మాజీమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రంగంలోకి దిగడంతో పోటీ రసవత్తరంగా మారింది. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ఈటల దీనిని బాగా ఉపయోగించుకుంటున్నారు. ఆయనను ఓడించడానికి జనం సిద్ధం అయ్యారంటూ ఈటల చేస్తున్న ప్రచారం స్థానికులను అమితంగా ఆకట్టుకుంటోంది. నియోజకవర్గంలో పేదల నుంచి భూములు లాక్కుని ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్న సంకేతాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా ఒక్కనాడు కూడా స్థానికుల సమస్యలను పట్టించుకోని వైనాన్ని ఎండగడుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. రసవత్తరంగా సాగుతున్న ఇక్కడి ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్



వివరాలు 2లో..

# నామినేషన్లు వేసిన ఎమ్మెల్యేలు

జీడబ్ల్యూఎంసీలో నరేందర్

ములుగులో సీతక్క

నర్సంపేటలో పెద్ది

ప్రజల ఆశీర్వాదంతో మరోమారు గెలుస్తామంటూ ధీమా



8లో



8లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలే అభివృద్ధి నిరోధకులు

తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు

ఖిలా వరంగల్‌లో ఇంటింటి ప్రచారం

# అందరి చూపు..గజ్వేల్ వైపు

**బీఆర్ఎస్‌కు కీలకంగా మారిన సీఎం నియోజకవర్గం**

**ఈటల పోటీతో సర్వత్రా ఉత్కంఠ**

**ప్రచారంలో దూసుకుపోతున్న రాజేందర్**

**పలు సమస్యలపై నిలదీస్తున్న వైనం**

**కేసీఆర్ ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న హరీష్ రావు**



**వరంగల్ వాయిస్, వరంగల్**

గజ్వేల్ నియోజకవర్గం ఇప్పుడు రాష్ట్రంలోనే హాటెస్ట్ నియోజకవర్గంగా మారింది. ఇక్కడి నుంచి ముచ్చటగా మూడోసారి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌పై మాజీమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రంగంలోకి దిగడంతో పోటీ రసవత్తరంగా మారింది. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ఈటలకు బాగా కలిసొస్తుంది. అయితే కేసీఆర్ కు ఎలక్షన్ కాంపెయినర్ గా మంత్రి హరీశ్ రావు రంగంలోకి దిగారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 11 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆయన పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. తెలంగాణ అభివృద్ధి ప్రధాత కేసీఆర్ ను గెలిపించి మూడో సారి ముఖ్యమంత్రిని చేయాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రచారంలో దూసుకుపోతున్న ఈటల..

గజ్వేల్ ప్రచారంలో ఈటల దూకుడు పెంచారు. ఇక్కడి ప్రజలు కేసీఆర్ ని ఓడించాలన్న కసితో ఉన్నారంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేదల నుంచి భూములు లాక్కుని ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పుతున్నారన్న ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారంటూ చేస్తున్న ప్రచారంతో ఓటర్లు ఆలోచనల్లో పడుతున్నారు. పొరపాటున మరోసారి కేసీఆర్ గెలిస్తే ఒంటిపై ఉన్న గుడ్డలు కూడా మిగలవంటూ ప్రజలను హెచ్చరిస్తున్నారు. ప్రాజెక్టుల పేరు విరీద లాక్కున్న భూములకు ఇంతవరకు పరిహారం అందించలేదని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు కంపెనీల కోసం పేదల భూములు లాక్కొన్ని కేసీఆర్ సర్కార్ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని.. ప్రాజెక్టుల వద్ద టూరిజం పేరుతో మళ్లీ భూములను లాక్కుంటున్నారన్నారు.

### భూములు తిరిగి ఇచ్చేస్తాం..

బీఆర్ ఎస్ ప్రభుత్వం రైతుల నుంచి భూముల్ని లాక్కుని అందులో వారినే కూలీలుగా మారుస్తున్నారని ఈటల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే లాక్కున్న భూములన్నీ తిరిగి ఇచ్చేస్తామంటూ రైతుల్లో ఆశలను నింపుతున్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తానని వారి కోసం కంపెనీలు ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోవడంలేదంటూ ఆరోపిస్తున్నారు. కేసీఆర్ ను మళ్లీ గెలిపిస్తే ప్రజల బతుకులు ఆగం అవుతాయని ఈటల హెచ్చరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు విజయం సాధించిన కేసీఆర్ గజ్వేల్ ప్రజలను కలిసింది లేదు..వారి సమస్యలను పరిష్కరించింది లేదంటూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఆయన గెలిచిన తర్వాత ఒక్కసారైనా ప్రజలతో మమేకం అయ్యారా అంటూ ప్రశ్నిస్తున్నారు. మరోమారు గెలిచినా ఇక్కడి ప్రజలు దిక్కులేని వారిగానే ఉండాల్సి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారు.

### హరీష్ మంత్రాంగం..

ఇకపోతే మెదక్ జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు మంత్రి హరీష్ రావు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా తనపై విమర్శలు చేసిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావును దృష్టిలో ఉంచుకుని మెదక్ స్థానంలో పద్మా దేవేందర్‌రెడ్డి గెలుపును సవాల్‌గా తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా కాంగ్రెస్‌కి చెందిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, అధికార ప్రతినిధి ఆంజనేయులు తదితర నాయకులను బీఆర్ఎస్‌లోకి రప్పించారు. బీఆర్ఎస్ నాయకులతో మండలాల వారీగా సర్వే చేయిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుంటూ తదనుగుణంగా గెలుపు వ్యూహాలు రచిస్తున్నారు. నర్సాపూర్ సెగ్మెంట్‌లో సునీతారెడ్డికి టికెట్ ఇవ్వడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఆయన వర్గం నాయకులు అసంతృప్తికి గురవడంతో ఇరు వర్గాలను కూర్చోబెట్టి సమన్వయం కుదిర్చారు. సిద్దిపేట అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న మంత్రి హరీశ్ రావు జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక ప్రచార బాధ్యతలను కూడా పర్యవేక్షిస్తున్నారు. సిద్దిపేటలో ముఖ్య నేతలకు ప్రచార బాధ్యతలను అప్పగించడమే కాకుండా వంద ఓట్లకు ఒక ఇంచార్జిని నియమించి పోలింగ్ రోజు వరకు ప్రచారాలు కొనసాగేలా ప్రణాళిక రూపొందించారు. ఇతర నియోజకవర్గాల ప్రచార బాధ్యతలను పర్యవేక్షిస్తూనే ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను ఎన్నికల ప్రచారాలకు సమాయత్తం చేయడంతో పాటు అసంతృప్తులను బుజ్జగిస్తూ ఒక్కటి చేస్తున్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి హామి ఇచ్చి వారి మద్దతు పొందే ప్రయత్నాలు ప్రారంభించారు. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు.

### సర్వేకి అందని ఫలితం వస్తుంది..

సర్వేకి అందని ఫలితం గజ్వేల్ నియోజకవర్గంలో రాబోతుందని ఈటల రాజేందర్ అంటున్నారు. ప్రజాస్వామ్య బద్దంగా గజ్వేల్ ఎన్నికలు జరిగితే విజయం తనదే నంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. బెదిరింపులు, ప్రలోభాలు, డబ్బు సంచులు ఇస్తే హుజురాబాద్ లో జరిగిన సీనే రిపీట్ అవుతుందంటున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు రాక.. ప్రభుత్వ ఉద్యోగాలు లభించక నిరుద్యోగ యువత ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉందన్నారు. ఇప్పటికే నిరుద్యోగుల ఆకలి చావులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, రానున్న రోజుల్లో వారు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయక తప్పదంటూ హెచ్చరించారు. ఎటు చూసినా తనకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు ఈటల రాజేందర్.

## కాంగ్రెస్‌లోకి..
# తీన్మార్ మల్లన్న

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ రాష్ట్రంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇప్పటికే ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్ రావు థాక్రే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ లబ్జర్వర్ బోస్ రాజు, సీడబ్ల్యూసీ సభ్యుడు గురుదీప్ సిప్పల్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.
అయితే మల్లన్నకు ఏఐసీసీ కీలక హామీ ఇచ్చినందునే ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు సమాచారం. కాగా ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డిపై మేడ్చల్ నియోజకవర్గంలో పోటీ చేస్తానని ఇప్పటికే మల్లన్న ప్రకటించారు. ఈ మేరకు మేడ్చల్ సెగ్మెంట్ లో కొంతకాలంగా ప్రచారం కూడా నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన కాంగ్రెస్ లో చేరుతారని, ఆయనకే మేడ్చల్ టికెట్ రాజోతోందని ప్రచారం సైతం జరిగింది. కానీ..అనూహ్యంగా అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వజ్రేష్ కుమార్ యాదవ్ ను బరిలోకి దింపారు. దాంతో కాంగ్రెస్ లో చేరే విషయంలో సైలెంట్ అయిన మల్లన్నతో ఏఐసీసీ నేతలు చర్చలు జరుపగా తాజాగా ఆయన కాంగ్రెస్ గూటికి చేరారు.



# కారంపొడి గ్యాంగ్ అరెస్ట్

**పోలీసుల అదుపులో ఐదుగురు**

**రూ.19లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

**వరంగల్ వాయిస్, క్రైం :** రాత్రి పూట ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడడంతోపాటు ఆనవాళ్లు దొరకకుండా కారంపొడి చల్లి పరారవుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను వరంగల్ సీసీఎస్, హనుమకొండ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పట్టుకు న్నారు. వారినుంచి మొత్తం రూ.19లహల విలువపై సొత్తును కూడా స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెలితే..హనుమకొండ ప్రాంతానికి చెందిన ఎండి.అబ్జల్ పాషా, ఎండి.ఫహీం అక్రం, ఎండి.షాహెగ్, ఎండి.గౌస్ పాషా, ఎస్కే.అస్లాంలు వాటర్ సర్వీసింగ్, మెకానిక్ పను లు చేస్తుంటారు. తీరిక సమయాల్లో ఆన్ లైన్ లో బెట్టింగ్ ఆడుతూ, మద్యానికి అలవాటు పడ్డారు. బెట్టింగ్ లో పోగొట్టుకున్న డబ్బును ఈజీగా సంపాదించాలన్న నెపం తో దొంగతనాలకు తెగబడ్డారు. ఐదుగురు నిందితులు పక్కా ప్లాన్‌తో గత నాలుగు నెలలుగా హనుమకొండ, ఖాజీపేట, కేయూసీ పోలీసు స్టేషన్‌ల పరిధిలో నిందితు డైన అబ్జల్ మోటార్ సైకిల్‌పై రాత్రిపూట కాలనీల్లో తిరు గుతూ తాళాలు వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా దొంగతనాలు చేసేవారు. ఇంటోలకి చొరబడి బీరువాలు తెరిచి బంగా రు, వెండి నగలు, నగదు డబ్బులను తస్కరించేవారు. వీరు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లష్కర్ బజార్, న్యూ రాయపూర, కాకతీయ కాలనీ ఏరియాల్లోని మూడు ఇండ్ల తాలలు పగలగొట్టి బంగారం, వెండి నగలతో పాటు నగదు డబ్బును దొంగిలించినారు. అదేవిధంగా కాజిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా నగర్, సోమి డి ఏరియాల్లోని రెండు ఇండ్లలో, కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్లసింగారంలోని రెండు ఇండ్లలో కూడా ఇదే విధంగా దొంగతనాలకు పాల్పడ్డారు. అయితే దొంగి లించి ఆనవాల్లు లభించకుండా ఇండ్లలో కారం పొడి చల్లేవారు. ఈ మేరకు వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులతో క్రైమ్ డీసీపీ డి.మురళీధర్, క్రైమ్ ఏసీపీ బి.మల్ల య్య స్వీయపర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ బి.శంకర్ నాయక్, హనుమకొండ పోలీ సులు నిందితులకోసం గాలిస్తుండగా మంగళవారం హన్మకొండ చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. వీరికి రిసీవర్లుగా రఫీక్, రేహనా బేగం వ్యవహరించేవార న్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న ఐదుగురి నుంచి 321 గ్రాముల బంగారు నగలు విలువ రూ. 17.70 లక్షలు, 946 గ్రాముల వెండి నగల విలువ రూ.70వేలు, 4 మొబైల్ ఫోన్లు విలువ రూ. 40వేలు, దొంగతనాలు చేయడానికి ఉపయోగించిన టు వీలర్ విలువ రూ.20 వేలు, తాళాలు పగలగొట్టడానికి ఉపయోగించిన ఇనుప స్క్రూ డ్రైవర్, ప్లగ్ పానను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం రూ.19 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.




### సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి..

సైబర్ ఫిర్యాదులపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సైబర్ వారియర్స్‌కు సూచించారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ సిబ్బందితో బుధవారం సీపీ వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై సైబర్ వారియర్స్ తీసుకుంటున్న చర్యలతోపాటు, ప్రస్తుత పెండింగ్‌లో ఉన్న సైబర్ కేసుల్లోని నిందితులను పట్టుకోవడంలో అధికారులు తీసుకుంటున్న చర్యలపై సీపీ అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్ది అదే స్థాయిలో సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల సోమ్మును దోచేస్తున్నారన్నారు. ఈ నేరాలను నియంత్రించాలంటే ముందుగా సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. అలాగే సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయిన బాధితులు తక్షణమే టోల్ ఫ్రీ నంబర్ 1930కి సమాచారం అందించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగివుండటం అవసరమన్నారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్స్ ఏసిపి విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ లక్ష్మీ నారాయణ, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ సంతోష్‌తో పాటు సైబర్, ఐటీకోర్ విభాగాలకు చెందిన ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక మాసోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, పరకాల :** కుంకుమేశ్వర ఆలయంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రాగ్రథిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ, మహాఅన్నదాన మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. పరకాల పట్టణంలో సుప్రసిద్ధ శైవక్షేత్రముగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవస్థానంలో 14న మంగళవారం నుంచి డిసెంబర్ 13 బుధవారం వరకు కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రగ్రథిత పాశుపత మహారుద్ర యాగ సహిత ఆకాశదీపోత్సవ మహాఅన్నదాన మహోత్సవములు శైవాగమోక్త ప్రకారంగా ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు. 30రోజులు ప్రాతఃకాల రుద్రాభిషేకం రూ. 1116 చెల్లించి రశీదు పొందిన వారి గోత్రనామాలతో నిర్వహించబడునని పేర్కొన్నారు. కార్తీక మాసం 30 రోజులు సా.6గంటలకు ఆకాశదీపోత్సవం రూ.1116 చెల్లించి రశీదు పొందిన వారి గోత్రనామాలతో నిర్వహిస్తామన్నారు. కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో కార్తీకమాసం నెల రోజులు స్వామివారిని దర్శించుకుని స్వామి వారి కృపకు ప్రాప్తులు కాగలరని కోరారు. ఈ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణలో చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసం నెల రోజులు భక్తుల సహాయ సహకారాలతో ఉదయం అన్నదానం, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్నదాన చేయదలిచే వారు దేవాలయంలో సంప్రదించాలని చైర్మన్ గందె వెంకన్న కోరారు.

## జోరుగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 19వ డివిజన్ గాంధీనగర్ లో బుధవారం భారత రాష్ట్ర సమితి వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపనేని నరేందర్ గడపగడప తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్, మాజీ కార్పొరేటర్ బొట్ల సదానందం, ఆర్టీఏ మెంబెర్ గోరంటల మనోహర్, 19వ డివిజన్ అధ్యక్షుడు ఈటల ఉమా మహేందర్, కళ్లపల్లి రమేష్, భూషిపాక రవి, వేముల నాగరాజు, దేవర ప్రసాద్, మంత్రిచెందు పల్లకొండ హరికుమార్, చింత ప్రభాకర్ రాజు, రాజేష్, చింతకింది రాజు, ఒంటెల కరుణ, రాజి, సైదులు, వినీత్, రాజశేఖర్, దేవమ్మ, 19వ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మార్పు కావాలి-కాంగ్రెస్ రావాలి'



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎన్నికల ప్రచారంలో భాగంగా హోర్జా తండా నుంచి సింగ్యా తండా మంగల్ తండా, దస్రుతండా గ్రామానికి విచ్చేసిన పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డికి, పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లకు ఆడపడుచులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి, పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రజలకు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యం

## ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**వరంగల్ వాయిస్, నడికూడ :** దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి మీ కుటుంబ సభ్యులకు వచ్చాయా అని డాక్టర్ కాళి ప్రసాద్ రావు ప్రజలను ప్రశ్నించారు. బుధవారం డాక్టర్ కాళీ ప్రసాద్ రావు వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. వెంకటేశ్వర్ల పల్లి కాషాయ రంగుతో ఉత్సాహంగా మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ కు మంగళహారతులతో స్వాగతం పలికి కోలాటాలు, డప్పు చప్పులతో ఉత్సాహంగా ప్రచారం ప్రారంభించారు. వెంకటేశ్వర్ల పల్లి మీదుగా నార్లపూర్, చర్లపల్లి, ముస్తాలపల్లి గ్రామాల మీదుగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో దళితులకు అన్యాయం చేసిన ధర్మారెడ్డిని, బీసీలకు అన్యాయం చేసిన ధర్మారెడ్డిని, ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసిన ధర్మారెడ్డిని మనందరం రాబోయో ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి నర్సంపేట ప్రజలను మోసం చేశాడని, అదే విధంగా వరంగల్ వెస్ట్ ప్రజలను మోసం చేశారని, ఇప్పుడు పరకాల ప్రజలు మోసం చేసేందుకు వచ్చాడని విమర్శించారు. బీఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ కు ఓటేస్తే పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీజేపీ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మీరు గెలిపించే పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒక బీసీ బిడ్డ అని ముఖ్యమంత్రి కూడా ఒక బీసీ బిడ్డ అని గుర్తు చేశారు. వడ్డించేవాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చున్నా సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. బీసీ బిడ్డ సీఎం అయితే మన అందరం తెలంగాణలో బాగుపడతామని గుర్తు చేశారు. ఈ ప్రచారంలో ఆయనతో పాటు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురుప్రసాద్, రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విజయాన్ని ఏశక్తీ అడ్డుకోలేదు

### చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి



**వరంగల్ వాయిస్, నడికూడ :** అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే నాయకుడు పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. బుధవారం నడికూడ మండలం కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ మహిళలు మంగళహారతులతో, ఘన స్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో ఉంచిన నాయకుడు చల్లా ధర్మారెడ్డికి ప్రతిఒక్కరూ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనునిత్యం ప్రజల కష్ట సుఖాల్లో ఉండే నాయకుడికి ఓటువేసి పరకాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అభివృద్ధిలో రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళకు తెలంగాణ రాష్ట్రం భరోసాగా నిలిచిందన్నారు. మహిళలు మరోసారి ఆశీర్వదించి చల్లా ధర్మారెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లాను గెలిపించుకుంటాం



**వరంగల్ వాయిస్, పరకాల :** అభివృద్ధి ప్రదాత, రెవెన్యూ డివిజన్ సాధకుడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే తమ పూర్తి మద్దతు తెలుపుతూ, వారి గెలుపుకు కృషి చేస్తామని పరకాల ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాపై, పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజు కులస్తుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషిచేశారని అన్నారు. కనుమరుగవుతున్న కుల వృత్తులను ప్రోత్సహించి వారి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో తోడ్పాటు చేసిందన్నారు. పనిచేసే పార్టీకే పట్టం కట్టి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షుడు బోయిని రాజేష్, ఉపాధ్యక్షులు గొడుగు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి గొడుగు నాగరాజు, డైరెక్టర్లు బస్కురి అయి, అల్లే రాజు, యాట రమేష్, సాదు చిన్న నర్సయ్య, సురుగురి చిన్న సమ్మయ్య, పాని, సమ్మయ్య, ఆల్లే రమేష్, దామ సతీష్, బోయిని చేరాలు, సాదు రాజు, దామ అశోక్, అయిలయ్యలతో పాటు 100మందికి పైగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెబోయిన అశోక్, సోదా రామక్రిష్ణ, రేగూరి విజయపాల్ రెడ్డి, నిప్పాని సత్యనారాయణ, బండి శ్రీధర్, దామ అనిల్, బండారి జైపాల్, గొడుగు నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, జిల్లా నాయకులు రుద్రోజు భాస్కరాచారి, మండలం యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పాలకుర్తి అభ్యర్థి యశస్విని రెడ్డి సమక్షంలో సీతారాంపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బీఆర్ఎస్ వార్డు మెంబర్ నిమ్మల గణేష్, బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు దూడల రాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు ఆలకుంట్ల ప్రవీణ్, గుంటి భీమేష్, వన్నెకాల కుమార్, ఎలుకపెల్లి నాగరాజు, బోనాల సత్తయ్య, పైండ్ల అశోక్, పైండ్ల వీరయ్య, కూరాకుల ఎల్లయ్య, పెద్దమడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు భువనగిరి నరసింహ, కోపరేటివ్ డైరెక్టర్ ఆకవరం రవీందర్ రెడ్డి, మడూరి ఉపేందర్ రెడ్డి, సోమిరెడ్డి, పోతుగంటి మురళి, పచ్చిమట్ల సాయిలు, యాదయ్య, గౌరిపెల్లి బుచ్చిరెడ్డి, అక్కల శ్రీనివాస్, మొటికే రాములు, కారిపోతుల రాములు, బొంత అశోక్, చెరుకు యాకయ్య, భువనగిరి సోమల్లయ్య, ఎల్లయ్య, ఐలయ్య, సౌడబోయిన యాదగిరి, మేకపోతుల యాకన్న, గణిపాక రామయ్య, సోమయ్య, బుచ్చయ్య, ఇక్కుర్తి ఉప్పలయ్య, ఎల్లయ్య, యాదయ్య, కర్రే చంద్రయ్య, ధర్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముత్యాల వెంకన్న, నర్ర సోమయ్య, శీల రాములు, పిట్టల వెంకన్న, బొబ్బల కుమారు, సోప్పరి సోమయ్య, తాళ్ల పెల్లి సమ్మయ్య, ఖమ్మం పాటి యాదయ్య, పిట్టల యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ వీడి క్రాంగ్రెస్ పార్టీలో చేరీ దేవరుప్పుల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. దేవరుప్పుల మండలంలో బీఆర్ఎస్ పార్టీ మూడు వర్గాలుగా ఏర్పడింది. ఉద్యమ నాయకులు ఒకవర్గం, టీడీపీ దయాకర్ రావు ది ఒక వర్గం, మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి వలసలు వచ్చిన నాయకులు ఒక వర్గం, ఈ మూడు వర్గాల మధ్య సమన్వయం లోపం వల్ల బీఆర్ఎస్ పార్టీకి నాయకులు దూరమవుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓడపల్లి రవి, దౌపాటి రవి, ధర్మపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సంగి కుమార్, పెద్దమడూర్ గ్రామ శాఖ అధ్యక్షడు రుద్రోజు పురుషోత్తం, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్, ఇనుముల నాగరాజు, పులిగిల్ల శోభన్ బాబు, ఆవుల వీరన్న, సంగి రమేష్, కన్నెబోయిన అంజయ్య, చిత్తలూరి మధు, దేవరుప్పుల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డిరాజుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
బుధవారం 08, నవంబర్ 2023
www.warangalvoice.net

# అమరుల ఆశయ బాటలో పయనిద్దాం

## పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్




**వరంగల్ వాయిస్, కురవి :** శాస్త్రీయ విద్య లక్ష్యంగా సమ సమాజ స్థాపన కోసం విద్యారంగంలో మార్పులపై నిరంతర పోరాటాలు చేస్తూ అసువులు బాసి అమరులైన వారి ఆశయ సాధన కోసం పయనిద్దామని పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల విలేజ్ గుండ్రాతిమడుగు పాఠశాలలో విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్ యూ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య లక్ష్యంగా సమ సమాజ స్థాపన కోసం తమ వంతు కృషిగా పోరాటాలను నిర్వహిస్తూ జార్జిరెడ్డి, జంపాల ప్రసాద్ లతో పాటు వారి స్ఫూర్తితో ఎంతోమంది విద్యార్థులు విద్యార్థి ఉద్యమంలో సాగుతూ విద్యారంగంలో మార్పుల కోసం పోరాటాలు నిర్వహిస్తూ అనేకమంది అమరులయ్యారని తెలిపారు. వారందరిని స్మరించుకోవడం మనకున్న బాధ్యత అని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరుతో విద్యకు మతం రంగు పులిమి ప్రైవేటు, కార్పొరేట్ పరం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పాలకులు పెడ చెవిన పెడుతున్నారని దుయ్యబట్టారు. విద్య ప్రైవేట్, కార్పొరేట్ ద్వారా అనేకమంది పేద విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిండి కొద్ది రొట్టేలా విద్యా వ్యవస్థను పాలకులు మార్చాలని చూస్తున్నారని, విద్య మతం రంగు పులుము కోవడం ద్వారా రేపటి భవిష్యత్తు అంతా మతోన్మాదులుగా తయారయ్యే ప్రమాదం ఉందని విమర్శించారు. అందుచేత విద్యా కాషాయకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను ప్రతిఘటించాలని, అందుకు అమరుల ఆశయ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, మహేందర్, రాంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేత పనితనమే భారతీయ వైభవం

### ఘనంగా పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఆనందదాయకంగా జరిగింది. కాజీపేట ప్యారడైస్ ఫంక్షన్ హాల్ వేదికగా కాజీపేట పద్మశాలీల పర్యవేక్షణలో జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం మాట్లాడుతూ నేత పనితనమే భారతీయ వైభవం అని కొనియాడారు. గ్రామ గ్రామాన పద్మశాలి కమిటీ హాలులు నిర్మించుకొని ఐక్యతగా ఏర్పడాలన్నారు. అదేవిదంగా రాష్ట్రవ్యాప్తంగా మనకోసం పోరాడే ఒక్క నాయకుడు కూడా లేడనీ, అందువల్ల మనకు వచ్చే పథకాలు కూడా అందడం లేదన్నారు. అందుకే మన వాళ్లను మనం చేరదీద్దాం మన ఐక్యతను చాటుదామన్నారు. పద్మశాలి ఎమ్మెల్సీ ఎల్ రమణ చరవాణిలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీలకు బలమైన గుర్తింపు కావాలన్నారు. నేతన్నల బాధలు ఎన్నెన్నో, మన వాళ్లకు మనమే నీడ అవుదాం, చేరదీద్దాం, ఐక్యతతో పోరాడుదామని, నేతన్న జీవితాలు మారాలన్నారు. అదే విధంగా జిల్లా అధ్యక్షుడు చంద మల్లయ్య మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తేలు సారంగపాణి, చిలువేరు మహేష్, కామని మల్లేష్, పోతరాజు ప్రకాష్, నామని కుమారస్వామి, కన్నె మల్లేశం, నామని మోహన్ రావు, వనం బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర సహజ వనరులను కొల్లగొడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ, దేశవ్యాప్తంగా కార్పొరేట్ అనుకూల విధానాలతో ఫాసిస్టు స్వభావంతో విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ టీపీ జాక్ హనుమకొండ వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న హనుమకొండలోని హరిత హెూటల్లో జిల్లా సదస్సు జరుగుతుందని జాక్ నాయకులు తెలిపారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కరపత్రాలను బుధవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో జాక్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సదస్సు ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని వారు తెలిపారు. సదస్సుకు తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రెండు జిల్లాల కన్వీనర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ అధ్యక్షత వహిస్తారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డి, టీపీ జాక్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హర గోపాల్, కో కన్వీనర్లు కన్నెగంటి రవి, అంబటి నాగయ్య, డాక్టర్ జిలకర శ్రీనివాస్, క్రాంతి, తదితరులు ప్రసంగిస్తారని వారు తెలియజేశారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జాక్ నాయకులు రవిచందర్, బి.రమాదేవి, రాచర్ల బాలరాజు, జనగాం కుమారస్వామి, కాంపల్లి ప్రవీణ్, మైదం సంజీవ, శ్యామ్ లు పాల్గొన్నారు.

## రేపు పాలకుర్తికి రేవంత్ రెడ్డి

**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ అనంతరం పాలకుర్తిలో నిర్వహించే ప్రజా విజయభేరి సభకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారు. రేవంత్ రెడ్డి సభతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.




## బీఆర్ఎస్ నమ్మి మోసపోవద్దు




**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ విజయ చందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని మెజార్టీ సీట్లు బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ గద్దెనెక్కారని, మళ్లీ మోసపోద్దని బీఆర్ఎస్ ను ఓడించాలన్నారు. అందులో ముఖ్యంగా ధర్మారెడ్డిని ఓడించాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఫ్రీగా ప్రజలందరికీ వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురజాల శ్రీరామ్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, బీజేవైఎం నియోజవర్గ కో కన్వీనర్ ఊగ సాయి కృష్ణ, ఆగ్రంపాడు మాజీ సర్పంచ్ గుల్లపల్లి వెంకన్న, ఆత్మకూరు ఎంపీటీసీ భయ్యా రమ రాజు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పూజారి రవి, గట్టు వేణు, మండల కార్యదర్శులు రవ్వ శివప్రసాద్, భయ్యా పైడి, జిట్టే మధు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రేవూరి రాజేందర్ రెడ్డి, బూతు అధ్యక్షులు యాద కుమారస్వామి, భయ్యా మాలగం, పిసాల సాంబయ్య, ఇలాసారపు రత్నాకర్, పాయిరాల రాజేందర్, జిల్లెల్ల రజనీకాంత్, కొమ్ముల భద్రయ్య, బొల్లి కొండ వెంకటేశ్వర్లు, కుక్కల సదయ్య, భయ్యా సదానందం, బయ్య శ్రీనివాస్, కుమారస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం రమాదేవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2203, రెండవ రకానికి రూ. 2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ రాజు, వీవో మహేశ్వరి, సంఘం పెండ్లి భారతి, శోభారాణి, హరిత, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైంది




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు విలువైందని, అందరూ ముఖ్యంగా యువత ఈ నెల 30న జరగబోవు అసెంబ్లీ ఎలక్షన్ల లో తప్పక ఓటు వేసి తమ బాధ్యతను నెరవేర్చాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. జిల్లా యంత్రాంగం ఓటరు అవగాహన కార్యక్రమాలలో భాగంగా బుధవారం కాలనీ ప్రచారంలో సిబ్బందితోపాటు ఆయన పాల్గొని ఓటు బాధ్యతను ఎరిగి ప్రతి ఒక్కరు ఓటు చేయాలని కోరారు. సర్క్యూట్ హౌస్ రోడ్డులోని వివిధ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ప్లకార్డులు, బ్యానర్లతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, జవాన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల విత్తనాలు పంపిణీ



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** స్ఫూర్తి సేవా సదన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐనవోలు మండలం గర్నేపల్లి గ్రామంలోని ఆఫ్టర్ స్కూల్ క్లబ్ లో భాగంగా సాయంకాలం పాఠశాల నుంచి తిరిగి వచ్చిన విద్యార్థులకు ఐదు నుంచి ఏడు గంటల మధ్యన పిల్లలకు ఉచితంగా చదువుతూ విద్యను ప్రోత్సహిస్తున్నారు. ఈ సంస్థ కోఆర్డినేటర్ మట్టెడ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ క్లబ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఏ .రాజేంద్రప్రసాద్ ఈ సంస్థ ద్వారా పిల్లలను చదువులో ప్రోత్సహించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. అలాగే దేశవాళి కూరగాయ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. దేశీయ కూరగాయలను తినడం వల్ల ఆరోగ్యం, మంచి పౌష్టికమైన ఆహారం పొందగలుగుతారని తెలిపారు. ఇలా ఐదు సంవత్సరాలు చేయడం చాలా సంతోషించే విషయమని, దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇతర సంస్థలు కూడా ఈ విధంగా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్ కిరణ్ టీచర్స్ రమ్య, సులోచన, చందు, గోపీచంద్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాస్యంకు పర్సంటేజీలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు పర్సంటేజీ ల మీద ఉన్న ఇంట్రస్ట్ అభివృద్ధి పై లేదని, అభివృద్ధిపై నిలదీస్తే భయభ్రాంతులకు గురి చేసి కాంగ్రెస్ నాయకులపై దాడి చేయించారని, ఎమ్మెల్యేగా గెలవగానే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని 58వ డివిజన్ ప్రజా దీవెన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజా దీవెన యాత్రలో భాగంగా బుధవారం హనుమకొండ 58వ డివిజన్ లో బాలయ్య హొటల్ నుంచి ప్రారంభమై టీఎన్ జీఓఎస్ కాలనీ, వాటర్ ట్యాంక్, మజీద్, ఇందిరానగర్, ఎస్సీ కాలనీ, జీసస్ విగ్రహం, సెయింట్ పీటర్స్ చర్చి, వడ్డేపల్లి, తాళ్లపల్లి ఎస్సీ కాలనీ, సియోను మందిరం, బీసీ కాలని, ఐపీసీ చర్చి నుంచి సాగి రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వానికి కమిషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని, కమిషన్లకు కక్కుర్తి పడుతూ అభివృద్ధి పనులలో అంతులేని అవినీతికి పాల్పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఏంటో మీరు ఒకసారి ఆలోచించండని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్న గ్యాస్ ధర 400వందలు ఉంటే నేడు గ్యాస్ ధర మొన్నటి వరకు 12వందలకు చేరుకుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 11రకాల సరుకులు ఇచ్చామని, నేడు ఈ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకుంది. ఈ ప్రభుత్వంలో తెల్ల రేషన్ కార్డులను నిర్వీర్యం చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ ప్రవేశపెట్టి ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నామని, తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు ఈ ప్రభుత్వమని తీవ్రంగా మండిపడ్డారు. అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, ఏఐసీసీ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, తాళ్లపల్లి మేరీ, తాళ్లపల్లి విజయ్, అనుకోటి పున్నం, డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, గుంటి స్వప్న, మహమ్మద్ ముస్తాక్ నేహాల్, తాళ్లపల్లి రవీందర్, ప్రసన్న కుమార్, సునీల్, ఇమ్మడి అనిల్, బొచ్చు బోస్, ఇల్లందుల నరేష్, తన్నూరు స్వామి, ఎన్ మోహన్ దాస్, జాషువా, స్వామి నాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి

### సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివనగర్ సీపీఐ వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయం తమ్మెర భవన్ లో సంఘీ ఏలెందర్ అధ్యక్షతన జరిగిన వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న మతతత్వ పార్టీ బీజేపీని, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు ఇద్దరు ఒక్కటై తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలను చూస్తే ఎలా అనిపిస్తుందంటే నా ఇంటి కోస్తే ఏం తెస్తావ్ నీ ఇంటికొస్తే ఏం ఇస్తావ్ అనే చందంగా అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఇద్దరు ఒకర్ని ఒకరు కాపాడుకుంటూ తెలంగాణ సంపద దోచుకుంటూ ప్రజలను మోసం చేస్తూ మరో సారి అవకాశం కోసం గోతి కాడి నక్కల్లా ఎదురు చూస్తున్నారని అన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడగొట్టాలని వరంగల్ జిల్లాలో ఉన్న నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నరపు రమేష్, చంద్ర కళ, బుస్స రవి, అక్కపల్లి రమేష్, దండు లక్ష్మణ్, వీరగొని శంకరయ్య పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** గడప గడపకు తిరుగుతూ మహిళా మణులకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్ ప్రభుత్వాన్ని మరోమారు విజయం కట్టబెట్టాలని వరంగల్ జడ్పీ చైర్ పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రజలను కోరారు. ఇప్పుడు కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం ఆగకుండా నిరంతరం కొనసాగాలంటే కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణా రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేస్తూ గౌరవ ముఖ్యమంత్రి చేసిన ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పాలన అంటే కరెంటు కష్టాలు, కాంగ్రెస్ పాలన అంటే ఆడబిడ్డలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ధర్నాలు, ఎరువుల కోసం రైతన్నలు క్యూలైన్లు, రైతన్నల ఆత్మహత్యలు, నేతన్నల ఆత్మహత్యలే ఉండేవన్నారు. అప్పట్లో కరెంటు ఉంటే వార్త కానీ ఇప్పుడు కరెంటు పోతే వార్త అన్నట్లు కరెంటు సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చారు. మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలందరికి నెలకు రూ.3000భృతి, రైతుబంధును రూ.16000లకు పెంచుతామని, గ్యాస్ సిలిండర్ నాలుగు వందలకే అందిస్తామని, ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద రూ.500000 ధీమా, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్య శ్రీని పదిహేను లక్షలకు పెంచుతామన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని దీవించండి, మీతో ఉంటాం, మీ మధ్యలో ఉంటామని తెలిపారు. 30న జరగబోయే ఎలక్షన్లలో కారు గుర్తుకు ఓటు వేసి గండ రమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం శాయంపేట టౌన్ బీజేపీ ఉపాధ్యక్షుడు బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొడ్డు నాగరాజు, దుంపల శ్రీధర్ రెడ్డిలకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజా ప్రతినిధులు, గండ్ర అభిమానులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను విస్మరించిన పార్టీలను బొంద పెట్టాలి



వరంగల్ వాయిస్, భూపాలపల్లి : తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వంగర సాంబయ్య బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రిటర్నింగ్ అధికారి రమాదేవికి తన నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ వర్గం పద్మశాలిగా ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తానని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ప్రధానంగా రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మూట సంచులతో వందల కోట్లు ఖర్చుపెట్టి గెలవాలని తహతహలాడుతున్నాయని, 70శాతం బీసీలుగా ఈ నియోజకవర్గంలో ఉన్నారని, బీసీలను విస్మరించిన రాజకీయ పార్టీలను బొంద పెట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి కులస్తులు 70లక్షల మంది ఉన్నారని, కనీసం జనాభా దమాషా ప్రకారం పద్మశాలి కులస్తులకు 10సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని బీసీలు, పద్మశాలి కులస్తులు అందరూ తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా బలపరిచిన భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వంగర సాంబయ్యను ఆదరించాలని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

### అట్టహాసంగా సతీష్ కుమార్ నామినేషన్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి:** హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ నుంచి భారీ ర్యాలీగా, నియోజకవర్గం నలుమూలలు, పలు గ్రామాల నుంచి వేలాదిమంది గులాబీ శ్రేణులు వెంట రాగా, గాంధీ చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయానికి చేరుకొని హుస్నాబాద్ ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెనిషాలోమ్ సమక్షంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సతీష్ కుమార్-డాక్టర్ షమిత దంపతులు అనంతరం సతీష్ కుమార్ తల్లిదండ్రులు మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంత రావు- సరోజనదేవిల ఆశీర్వాదం తీసుకొని, సతీష్ కుమార్ కుమారుడు ఇంద్రనీల్, ఇతర కుటుంబ సభ్యులు తరలి రాగా భారీ ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ వేశారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ దేశంలో కేసీఆర్ లాంటి నాయకుడు లేడని, అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. దేశంలో అన్ని రంగాలలో తెలంగాణ నెం.1స్థానంలో దూసుకుపోతుందని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్షాల పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని, వారి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజలను గందరగోళానికి గురిచేయడానికి మళ్లీ వస్తున్నారని, వాళ్ల భ్రమలో పడవద్దని ప్రజలకు సూచించారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీల వారు అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే సతీష్ కుమార్ వేలకోట్లతో అభివృద్ధి చేశారని, అలాంటి సతీష్ కుమార్ ను మరొకసారి ఆశీర్వదించి హుస్నాబాద్ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసిఆర్ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టె పెట్టి అభివృద్ధి నిరోధకులుగా మారారని విమర్శించారు. ఆనాడు తెలంగాణ గురించి కేసీఆర్, తెలంగాణ ప్రజానీకం, యువకులందరూ కొట్లాడుతూ ఉంటే తెలంగాణ వచ్చేదా, చచ్చేదా అని హేళన చేసిన వారు ఇప్పుడు వచ్చి మేము అభివృద్ధి చేస్తామనడం ఆశ్చర్యంగా ఉందని, వారి మాయ మాటలు నమ్మవద్దని, తెలంగాణను చీకట్లోకి నెట్టవద్దని ప్రజలకు సూచించారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ గత తొమ్మిది ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చేశారని, గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించుకోవాలని గతంలో ఉన్న కమ్యూనిస్టు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి ఏమీ చేయలేదని ఇప్పుడు మేము ప్రజలకు సేవ చేస్తామని వస్తున్నారు జాగ్రత్త ప్రజలందరూ వారి మాటలు నమ్మవద్దు. అభివృద్ధి కాముకుడు, నిత్యం ప్రజల శ్రేయస్సుకై తపించే నాయకుడు సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా 9 ఏండ్లలో నియోజకవర్గాన్ని 9,500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో ఘననీయంగా అభివృద్ధి చేశానని, అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తులు, పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు, బీసీ ఎస్సీ ఎస్టీ గురుకులాలు, మోడల్ స్కూల్లు, పల్లె దవఖానాలు, హుస్నాబాద్ ఆసుపత్రిని అప్గ్రేడ్ చేసుకున్నామని, హుస్నాబాద్ మున్సిపాలిటీని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. హుస్నాబాద్ ప్రజలందరూ అభివృద్ధిని చూసి మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్నికల తరువాత ప్రారంభిస్తామని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి భారీగా హాజరైన గులాబీ శ్రేణులు, మహిళలు యువకులు, ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. ఊరూరు వాడ వాడ ప్రతి తండా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్నారు. రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం వస్తుందని, ప్రతి ఎకరాకి నీళ్లు వస్తాయని, రాష్ట్రంలో ప్రతి ఊరిలో అభివృద్ధి జరుగుతుందని, నిధులు వస్తాయని కేసీఆర్ చెప్పిన మాటలు నమ్మి వందల మంది విద్యార్థులు చనిపోయారన్నారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతున్నది ఎవరో ఒకసారి మీరు ఆలోచించండన్నారు. ఎంతోమంది ఉద్యమం చేస్తే తాను ఒక్కడినే ఉద్యమం చేసినా అని చెప్పిన కేసీఆర్, తర్వాత తెలంగాణను బాగు చేస్తానని చెప్పి తెలంగాణ ప్రజల బతుకుల్ని బుగ్గిపాలు చేశారని మండిపడ్డారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన ఎట్లా ఉండే 2014నుంచి ఈ టీఆర్ఎస్ పాలన ఎలా ఉందో మీరు ఒకసారి ఆలోచించండని కోరారు. 2014 నుంచి ఇప్పటివరకు బంగారు తెలంగాణలో కేసీఆర్ మాటలు నమ్మి ఎన్ని కుటుంబాలు బాగుపడ్డాయని ప్రశ్నించారు. ఎంతమంది పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ లు, దళిత బంధు, అలాగే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన ఒకమాట కూడా నెరవేర్చలేదని విమర్శలు గుప్పించారు. మరోసారి కేసీఆర్ ఎత్తులకు మోసపోవద్దన్నారు. బంగారు తెలంగాణ రూ.5లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, అలాంటి స్థితిలో ఉన్న రాష్ట్రం బంగారు తెలంగాణ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ వస్తే కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్ మాట తప్పి కుటుంబ పాలనకు తెర తీశాడన్నారు. ప్రచారంలో రేవూరి ప్రకాశ్ రెడ్డికి అండగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కర్ణాటక కాంగ్రెస్ అబ్జర్వర్ శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్, ఎంపీపీ భీమగాని సౌజన్య, జిల్లా నాయకులు చాడ కొమురా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజుకు మద్దతుగా బైక్ ర్యాలీ




**వరంగల్ వాయిస్, మడికొండ :** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా 64వ డివిజన్ నాయకుడు బైరి లింగమూర్తి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మడికొండ గ్రామం నుంచి 100 బైకులతో ర్యాలీగా వర్ధన్నపేటకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్ల మోహన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేఆర్ నాగరాజు నామినేషన్ వేసే ముందు భారీ ర్యాలీగా వెళ్లి ఐనవోలు మల్లి ఖార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గం ఆర్వో కార్యాలయంలో బుధవారం కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ నామినేషన్ ప్రక్రియలో ఏఐసీసీ అబ్జర్వార్ దల్మి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గం ఎల్ డీఎం ఇంచార్జి కుందూరు వెంకటరెడ్డి, అడ్వకేట్ శేఖర్, ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో ప్రజలు భూ కబ్జా చేసే ఆరూరి రమేశ్ ను ఓడగొడతారన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వేల సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.



## సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సీపీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దయిన కిష్టాపురం ఎన్నికల చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తనిఖీ సమయాల్లో ప్రజలతో మార్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త పడాలన్నారు. అదే సమయంలో అప్రమత్తం గా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసీపీ రఘు చందర్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, రాయపర్తి ఎస్ఐ విజయ్ పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ రాయపర్తి పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, రోడ్డుప్రమాదాలు, డయల్100, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, గుట్కా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై శాయంపేట ఎస్సై దేవేందర్ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఎస్సై డి. దేవేందర్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, శాయంపేట మండల మెడికల్ ఆఫీసర్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చిదురాల సురేష్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా భీమదేవరపల్లి మండలం ములకనూరు పట్టణానికి చెందిన చిదురాల సురేష్ యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శులు, తెలంగాణ ఇంచార్జిలు సురభి ద్వివేది, ఖలీద్ , రమేష్ బాబు, మొహమ్మద్ ఇల్తాజ్ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డికి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజిద్ ఖాన్ కు, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ కు, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూముకుంట అంక్షరెడ్డికి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ కు, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బీనవెని రాకేష్ కు, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హుస్నాబాద్‌లో గర్జించిన పులి

### కాంగ్రెస్ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ నామినేషన్




**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ బుధవారం హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, సీపీఐ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మద్దతుతో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి అశేష జనవాహిని, కోలాహలం, లంబాడీ నృత్యాలు, డప్పు చప్పుళ్ళు, అభిమానుల అవధులు లేని సంతోషాల మధ్య హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ భారీ ర్యాలీ నిర్వహించి తన నామినేషన్ దాఖలు చేశారు. హుస్నాబాద్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పేద, బడుగు వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు అందరూ కలిసి తమ నాయకుడు తెలంగాణ బిల్లు ఆమోదం కోసం పెప్పర్ స్ప్రే దాడి చేసినా భయపడకుండా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు పొన్నం ప్రభాకర్ అని తెలిపారు. కనివిని ఎరుగని రీతిలో హుస్నాబాద్ పట్టణం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కిక్కిరిసింది. అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగడుతున్నాయని, పొన్నం ప్రభాకర్ గెలుపు ఖాయం అంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సహకార సంఘం నాయకులు, నియోజక వర్గ 7మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, సోషల్ మీడియా విభాగం, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చెక్కు అందజేత




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.52లక్షల ప్రమాద బీమా మొత్తం చెల్లించేటట్లు యూబీఐ బ్యాంకుతో టీఎస్ ఆర్టీసీ ఒప్పందం కుదుర్చుకుందని వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలత తెలిపారు. దీనిలో భాగంగా జులై 8-2023న మణుగూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వరంగల్ 2 డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కె బిమ్లాల్ కుటుంబ సభ్యులకు బుధవారం రూ. 40లక్షల ఇన్సూరెన్స్ పరిహారం యూబీఐ చెక్కు ద్వారా వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలత అందించారు. ఈ కార్యక్రమంలో యూబీఐ బ్యాంకు మేనేజర్లు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భాను కిరణ్, మాధవరావు, వరంగల్ టు డిపో మేనేజర్ సురేష్ పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిబంధనల మేరకు అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులతో ఎన్నికల వ్యయాల నమోదు, ఓటర్ల నమోదు శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించి వాటిని ఎన్నికల సంఘానికి కచ్చితంగా రోజువారీ నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారం తీసుకుంటూ పకడ్బందీగా విధులు నిర్వహించాలని అన్నారు. సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ వారీగా రిటర్నింగ్ ఆఫీసర్స్ తో సంప్రదించుకొని ఎన్నికల వ్యయం సంబంధించి ఏఈఓలు సమావేశం నిర్వహించుకుంటూ నామినేషన్ కు ముందు నామినేషన్ తర్వాత ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను పొందుపరచాలన్నారు. నియోజకవర్గ వారీగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎన్నికల వ్యయా నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెక్ లిస్ట్ కు సంబంధించి అభ్యర్థికి బ్యాంక్ ఎకౌంట్, సంబంధించిన వివరాలను షాడో అబ్జర్వర్ రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా రోజువారీ దినపత్రికల్లో, లోకల్ చానెల్‌లో వచ్చే పేడ్ న్యూస్ పై ప్రతిరోజు నివేదించాలన్నారు. రాజకీయ సభ్యులు సమావేశాలు నిర్వహించే సమయంలో వాటిని నిశితంగా రికార్డ్ చేయాలని, వినియోగించే ప్రతి వస్తువు రేట్‌చార్ట్ ప్రకారం అభ్యర్థి ఎన్నికల ఖాతాలో నమోదు జరిగే విధంగా నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లలో ఓటు హక్కు వినియోగంపై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లోని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నమోదు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ సంజీవరెడ్డి, పుష్పలత భాగ్యలక్ష్మి, రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నార్సింహ మూర్తి, డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, ఏఈఓలు బి శ్రీనివాసరావు, మానస, నారాయణరావు, పరిపాలన అధికారి శ్రీకాంత్, పర్యవేక్షకులు జగదీష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# కేసీఆర్ భరోసాతో యువతలో ఆత్మస్థైర్యం

## దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేసీఆర్ భరోసాతో యువతలో ఆత్మ స్థైర్యం పెరిగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు మార్గనిర్దేశం చేస్తూ వారికి అండగా నిలుస్తోందని, ఇన్నాళ్లు కాంగ్రెస్, బీజేపీ పార్టీ యువతను తమ స్వార్థ రాజకీయాలకు వాడుకున్నారని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి పవన్ తన అనుచరులు దాదాపు 250మంది బీజేవైఎం కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కొడకండ్ల సన్నీ తన అనుచరులు దాదాపు 100మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్



మాట్లాడుతూ అభివృద్ధి వైపు మొగ్గు చూపుతున్న ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న నేపథ్యంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బీజేపీ పార్టీ రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సీఎం కేసీఆరే శ్రీరామ రక్ష అని అన్నారు. నేడు బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్న యువత గులాబీ సైనికులుగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధిని ప్రతి గడపకు వివరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా చాలా మంది మన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రతిపక్ష నాయకుల గుండెల్లో ఇప్పటికే రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. నమ్ముకున్న నాయకులు ఎవరు వదిలేసి వెళ్తారో తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, వలస సంతోష్, మేఘనాథ్ రాహుల్, గోడిషాల విష్ణు, ఠాకూర్ రోహిత్ సింగ్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

## పాలకుర్తి ఇంచార్జి ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ, మండల కేంద్రానికి చెందిన సుమారు 60మంది ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఝాన్సీ రెడ్డి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి తోడ్పాటును అందించిందని తెలిపారు. ముస్లిం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి విద్యార్థులు చదువులకు కృషి చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీములకు యువత, వివిధ వర్గాల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మహమ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ మౌలానా, మహమ్మద్ గుమ్ షావలీ, మహమ్మద్ రహీం ఖాన్, షేక్ బాబా,సయ్యద్ అంజుమ్, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ సాహెబ్, మహమ్మద్ సలీం పాషా, మహమ్మద్ యాకుబ్ పాషా, మహమ్మద్ గఫార్, మహమ్మద్ అన్వర్,షేక్ బేబాని, మహమ్మద్ యాదుల్, మహమ్మద్ అలీమ్ ఖాన్, మహమ్మద్ కలీమ్ ఖాన్, షేక్ యాకుబ్ పాషా, మహమ్మద్ పాషా, అహ్మద్ ఖాజా, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సైదా, మహ్మద్ యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి



## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదులపై పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సైబర్ వారియర్స్‌కు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై సైబర్ వారియర్స్ తీసుకుంటున్న చర్యలతో పాటు, ప్రస్తుత పెండింగ్‌లో ఉన్న సైబర్ కేసుల్లోని నిందితులను పట్టుకోవడంలో అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు , సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్ది అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ల కొత్త మార్గాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల సోమ్మును దోచేస్తున్నారు. ఈ నేరాలను నియంత్రించాలంటే ముందుగా సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుందని. అలాగే సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయిన బాధితులు తక్షణమే టోల్ ఫ్రీ నంబర్ 1930కి సమాచారం అందించే విధంగా ప్రజలకు ఈ ఉచిత టోల్‌నంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండటం అవసరమని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్స్ ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్ స్పెక్టర్ లక్ష్మీ నారయణ, ఐటీకోర్ ఇన్ స్పెక్టర్ సంతోష్‌తో పాటు సైబర్, ఐటీకోర్ విభాగాలకు చెందిన ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

బుధవారం 08, నవంబర్ 2023
www.warangalvoice.net



# నామినేషన్లు వేసిన ఎమ్మెల్యేలు

**జీడబ్ల్యూఎంసీలో నరేందర్**

**డోర్నకల్ లో రెడ్యానాయక్, నర్సంపేటలో పెద్ది, ములుగులో సీతక్క**

**ప్రజల ఆశీర్వాదంతో మరోమారు గెలుస్తామంటూ ధీమా**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ (తూర్పు) నియోజకవర్గం పరిధిలో బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. అధికార బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, విద్యార్థుల రాజకీయ పార్టీ (వీటీఆర్ పీ) నుంచి ఉజ్జగిరి కమలాకర్, ఎంసీపీఐ(యూ)అభ్యర్థిగా సుంచు జగదీష్, స్వతంత్ర్య అభ్యర్థిగా ఆర్.రవీందర్ నామినేషన్ పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఏఆర్ ఓలు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ములుగులో స్థానిక శాసన సభ్యురాలు సీతక్క నామినేషన్ వేశారు.

**ప్రజలకు పాదాభివందనం..**

వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ చైర్మన్, వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బండ ప్రకాష్ తో కలిసి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నామినేషన్ కేంద్రంలో నామ పత్రాలను అందజేశారు. అనంతరం మున్సిపల్ ఆవరణంలో మీడియా పాయింట్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ఆశీస్సులతో వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని నేడు వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో ముందుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నా మొదటి ఎజెండగా అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు నా కుటుంబ సభ్యులుగా ముందుకు సాగుతున్నానన్నారు. పోయిన ఎన్నికల్లో నన్ను మంచి మెజారిటీతో గెలిపించిన వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానన్నారు. రాబోయే ఎన్నికల్లో నన్ను గొప్పగా ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు, ప్రజలతో కలిసి 10వ తేదీన మరోమారు నామినేషన్ వేయనున్నట్లు ప్రకటించారు. నామినేషన్ వేయడానికి ముందుకు బట్టల బజార్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నామినేషన్ వేసిన రెడ్యానాయక్..**

**వరంగల్ వాయిస్, మరిపెడ :** భారీ జన సందోహంతో బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్.రెడ్యానాయక్ మరిపెడ తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. రెడ్యానాయక్ వెంట మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, రామసహాయం రంగారెడ్డి ఉన్నారు.

**మరిపెడలో ఐదు నామినేషన్లు..**

మరిపెడ తహశీల్దార్ కార్యాలయంలో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహారావు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యా నాయక్ నామినేషన్ పత్రలు అందజేశారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత గిరిజన సాంప్రదాయ దుస్తుల్లో కార్యకర్తలతో కలిసి వచ్చి నామినేషన్ పత్రాలు అందజేశారు. అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థులుగా వాంకోడోత్ రవికుమార్, భూక్య గోపి కృష్ణ, అజ్మీరా రత్న ఇండిపెండెంట్ అభ్యర్థులుగా దరఖాస్తు చేసుకున్నారు.

**వర్ధన్నపేటలో నాగరాజు..**

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె ఆర్ నాగరాజు నామినేషన్ వేశారు. తొలుత భారీ ర్యాలీతో వెళ్లి ఐనవోలు మల్లి ఖార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వర్దన్నపేట నియోజకవర్గంలోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ ప్రక్రియలో ఏఐసీసీ అబ్జర్వార్ దల్మి , వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , వర్ధన్నపేట నియోజకవర్గం ఎల్ డీఎం ఇంచార్జి కుందూరు వెంకటరెడ్డి , అడ్వకేట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నాగరాజు మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో ప్రజలు భూ.. కబ్జా చేసే ఆరూరి రమేశ్ ను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వేల సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.






# బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలే అభివృద్ధి నిరోధకులు

**తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**ఖిలా వరంగల్‌లో ఇంటింటి ప్రచారం**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలే కారణమని తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆరోపించారు. 38వ డివిజన్ ఖిలా వరంగల్ పడమరకోట మెట్టు దర్వాజ, చమన్, మధ్యకోట మసీదు, యాదవ వాడ ప్రాంతాల్లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయంతో పాటు కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ.. ఈ సారి ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మెజార్టీతో తూర్పు నియోజకవర్గంలో గెలవబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న క్రమంలో ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కనీసం తమ కష్టాలు, సమస్యలు తెలియజేస్తామంటె అందుబాటులో ఉండేవారు కాదని డివిజన్ ప్రజలు ఆరోపించారు. ఖిలా వరంగల్ కోటను అభివృద్ధి చేయలేకపోయారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను తేలేకపోయారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వమే కోట అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించిందని తెలిపారు. కరోనా మహమ్మారి, వర్షాలతో పట్టనం నీటి మునిగిన సమయంలో దగ్గరుండి ఆదుకోవాల్సిన ఎమ్మెల్యే కనిపించకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులెవరికీ అందలేదని, బిఆర్ఎస్ నాయకులకు, వారి అనుచరులకు మాత్రమే అందించారని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బిసి బందు, దళిత బందు వంటి పథకాలను తీసుకొచ్చి ప్రజలను మోసం చేయాలని చూశారని, ఆ పథకాలను కూడా తెలివిగా ఎన్నికల కోడ్ వచ్చిందని ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. మరలా అధికారం ఇప్పిస్తేనే ఆ పథకాలు అందుతాయని ప్రజలను ప్రలోభపెడుతున్నారని విమర్శించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి అయితే ఎన్ని పార్టీలు మారిందో వారికే తెలియకపోవచ్చన్నారు. 5 సంవత్సరాలు అధికారం అనుభవించిన తర్వాత ఓటమి అనంతరం మళ్లీ కనిపించకుండా పోయారన్నారు. ఎంత సేపు ఆదిపత్యపోరులో పెత్తనం కోసం పెట్టిన దృష్టి కొంత నియోజకవర్గ సమస్యలపై పెట్టుంటే ప్రజల కష్టాలు కొంతైనా తీరేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వచ్చి మీకు మేమున్నామంటె ఎవరూ ఆ మాటల్ని నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. నియోజకవర్గ ప్రజలకు బిజెపి పైన, ప్రధాని నరేంద్ర మోడీ గారి పాలన పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని దీంతో బిజెపి గెలుపు నల్లేరుపై నడకే అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com